**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 పేజీలు : 5 వెల : 2.00


# నన్ను క్షమించండి

## ప్రధాని మోదీ ఎమోషనల్ ట్వీట్



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా ఘనంగా ముగిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో స్పందించారు.ఐక్యత కోసం మహా యజ్ఞం పూర్తయిందని' ఆయన పేర్కొన్నారు. భక్తులు తమ తీర్థయాత్రలో ఎదుర్కొన్న అసౌకర్యాలకు ఆయన క్షమాపణలు కూడా తెలిపారు. కుంభమేళా విశేషాలను తన బ్లాగ్‌లో రాసిన ప్రధాని..ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదని వివరించారు.మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నట్లు పోస్ట్ చేశారు. ప్రయాగ్‌రాజ్‌లోని ఐక్యతా మహాకుంభమేళాలో మొత్తం 45 రోజుల పాటు జరిగిన ఈ ఒక్క పండుగ కోసం 140 కోట్ల మంది దేశప్రజలు విశ్వాసంతో ఏకతాటిపైకి వచ్చిన తీరు అపారమైనదని ట్వీట్‌లో తెలిపారు. ఇందుకు సంబంధించిన కొన్ని ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ ఫొటోస్ లేజర్ లైట్ షోతో ఎంతో అద్భుతంగా కనిపిస్తున్నాయి.ప్రపంచంలోనే అతిపెద్ద జనసమూహమైన మహా కుంభమేళా, మహా శివరాత్రి నాడు ప్రయాగ్‌రాజ్‌లో ముగిసింది. చివరి రోజున, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించి ఓ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. పండుగ సందర్భంగా గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద 66.21 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానంలో పాల్గొన్నారని తెలిపారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో దేశ రాజకీయ నాయకులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు, బాలీవుడ్, టాలీవుడ్ ప్రముఖులతో సహా ప్రపంచ నలుమూలల నుండి ప్రజలు పవిత్ర త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు.

# ముగిసిన 3 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు

## అత్యధికంగా పెద్దపల్లిలో పోలింగ్




తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి గంటలో పోలింగ్ కేంద్రాల దగ్గర భారీగా క్యూలు కనిపించాయి.4 గంటల లోపు క్యూలో ఉన్నవారికి అధికారులు ఓటేసే అవకాశం ఇచ్చారు. పెద్దపల్లిలో అత్యధికంగా 77.95 శాతం పోలింగ్ నమోదైంది. నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 90 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఉదయం నుంచి పోలింగ్?లో టీచర్లు భారీగా పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలింగ్ 80 శాతం దాటింది.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా 80 శాతం దాటింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్?లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నల్గొండ అర్జాల బావి దగ్గర స్ట్రాంగ్ రూంలకు బ్యాలెట్ బాక్సులు తరలించారు. మధ్యాహ్నం వరకూ పోలింగ్ మందగొడిగా సాగినప్పటికీ మధ్యాహ్నం తర్వాత పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు క్యూ కట్టారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు ఒకట్రెండు ఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు కలిపి 93 కామన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో 15 జిల్లాలకు ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులను బుధవారం డిస్ట్రిబ్యూట్ చేశారు. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో 3,55,159 మంది ఓటర్లు ఉండగా, ఈ స్థానంలో 56 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్యే పోటీ నెలకొంది. ఇక మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో 27,088 మంది ఓటర్లు ఉన్నారు. ఈ స్థానంలో 15 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య, పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, యూటీఎఫ్ –టీపీటీఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మధ్య పోటీ ఉంది.

### ఎదుటి వారి అత్యాశే అతనికి క్యాష్ అయింది

## పుల్లయ్య టోకరా మామూలుగా లేదుగా



అంత వడ్డీ వస్తుంది.ఇంత వడ్డీ వస్తుంది. ఇక మీరు లక్షాధికారులే నన్ను నమ్మండి.అంటూ అందరినీ నమ్మించాడు. కోట్లకు కోట్లు వసూలు చేశాడు.. కట్ చేస్తే, ఆ డబ్బులన్నీ జమ చేసుకుని పరారయ్యాడు.చిట్టీలు, అధిక వడ్డీ పేరుతో ఓ వ్యక్తి అందరినీ నట్టేట ముంచిన ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం నుంచి బతుకు దెరువు కోసం హైదరాబాద్ వచ్చి అడ్డా కూలీగా పని చేసిన వ్యక్తి కొద్ది కాలంలోనే కోటీశ్వరుడు అయ్యాడు. పైసా పైసా కూడబెట్టి చిట్టీలు వేసుకున్న సభ్యులను నిండా ముంచి పరారయ్యాడు. ఏకంగా 120 కోట్లకు పైగానే సొమ్ము చెల్లించకుండా ఉడాయించడంతో.. బాధితులు లబోదిబోమంటున్నారు.అనంతపురం జిల్లా యాడికి మండలం చందన లక్ష్మీంపల్లి గ్రామానికి చెందిన పుల్లయ్య, భూలక్ష్మి దంపతులు 25 సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ నగరానికి వచ్చారు. మొదట్లో అడ్డా కూలీగా పని చేసిన పుల్లయ్య కొద్దిగా కాలంలోనే కోట్లకు పడగలెత్తాడు. చిన్న చిన్న చిట్టీలతో ప్రారంభించి కోట్లలో చిట్టీలు కట్టించుకునే స్థాయికి ఎదిగాడు. మొదట్లో చిన్న గుడిసెలో ఉన్న పుల్లయ్య హైదరాబాద్ నగరంలో ఐదంతస్తులకు భవంతిలో ఉండే స్థాయికి ఎదిగాడు. ఎస్సార్ నగర్‌లోని బీకేగూడలో కుటుంబంతో నివాసం ఉండేవాడు. పుల్లయ్య దగ్గర చిట్టీలు కట్టిన వారిలో ఎక్కువగా పేదలే ఉన్నారు. పిల్లల చదువుల కోసం, అమ్మాయిల పెళ్లిళ్ల కోసం కుదవపెట్టుకున్న సొమ్ముతో చిట్టీల వ్యాపారి అలియాస్ తాపీ మేస్త్రీ ఉడాయించడంతో దిక్కు తోచని స్థితిలో బాధితులు అతని ఇంటి ముందు పడిగాపులు కాస్తున్నారు.పుల్లయ్య.. చిట్టీలు పాడుకున్న వారికి డబ్బులు ఇవ్వకుండా అధిక వడ్డీ ఆశచూపి తన వద్దే ఉంచుకునేవాడు. మళ్లీ అదే సభ్యులతో చిట్టీలు వేయించేవాడు. దీంతో పాటు తెలిసిన వారి వద్ద వడ్డీకి కోట్లలో అప్పుగా తీసుకున్నాడు. సుమారు రెండు వేల మంది పుల్లయ్య వద్ద చిట్టీలు వేసినట్లు తెలుస్తుంది. చిట్టీలు కట్టిన వారికి ఈనెల 23 నుంచి 26వ తేదీలోపు డబ్బులు ఇస్తానని చెప్పిన పుల్లయ్య.. 21నే కుటుంబ సభ్యులతో కలిసి పరారయ్యాడు.దీంతో బాధితులు చేసేదేం లేక సిసిఎస్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కూలీగా జీవితాన్ని ప్రారంభించిన పుల్లయ్య తమ లాంటి కూలీలను నమ్మించి నిండా ముంచాడని తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మహాకుంభమేళా పారిశుధ్య కార్మికులకు 10వేల బోనస్



ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో పనిచేసిన పారిశుధ్య, ఆరోగ్య కార్యకర్తలందరికీ రూ.10,000 బోనస్ ఇవ్వనున్నట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.ఏప్రిల్ నెలలో ఉద్యోగుల ఖాతాల్లో ఈ డబ్బు జమవుతుందని సీఎం తెలిపారు. దీనితో పాటు వారికి రూ. 5 లక్షల ఆరోగ్య బీమా మొత్తాన్ని కూడా అందిస్తామన్నారు.జనవరి 13న ప్రారంభమైన అతి పెద్ద ప్రపంచ ఆధ్యాత్మిక ఉత్సవం మహాకుంభమేళా 45 రోజులపాటూ సాగి మహాశివరాత్రితో ముగిసింది. ఈ సందర్భంగా ఆ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించే పనిలో పడ్డారు అధికారులు. యోగి ఆధిత్యనాథ్, డిప్యూటీ సీఎంలు బ్రజేష్ పాఠక్, కేపీ మౌర్య, మంత్రివర్గంలోని ఇతర మంత్రులు కూడా ఆ ఘాట్ల వద్ద స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. నీటిలో వ్యర్థాలు తొలగించడంతో పాటూ..చీపురు పట్టి కాసేపు రోడ్లు శుభ్రం చేశారు.అనంతరం ఘాట్లన్నీ పరిశీలించి మొత్తం శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. అరేల్ ఘాట్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి సిఎం యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. పారిశుధ్య కార్మికులతో కలిసి భోజనం చేశారు. మహాకుంభమేళాలో ఒక రోజున 15వేల మంది పారిశుధ్య కార్మికులు చీపుర్ల పట్టి క్లీనింగ్ విధులు నిర్వర్తించి ఇప్పటికే గిన్నీస్ బుక్ రికార్డు సైతం సాధించారు. గతంలో 2019లో ప్రయాగ్ రాజ్ లోనే 10వేల మంది కార్మికులు చేపట్టిన పారిశుధ్యం రికార్డును అధిగమించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


### ఏప్రిల్ 30 నుంచి చార్‌ధామ్ యాత్ర

## మార్చి 11 నుంచి ఆన్‌లైన్‌లో



ఉత్తరాఖండ్ చార్ధామ్ యాత్ర త్వరలో ప్రారంభం కానుంది. కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునేత్రి యాత్ర ఏప్రిల్ 30 నుంచి ప్రారంభం కానుంది.ఈ యాత్రకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు మార్చి 11 నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతిసారి మాదిరిగానే ఈసారి కూడా ప్రయాణ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది చార్ధామ్ యాత్రలో భద్రతకు సహాయపడుతుంది. ఈ సంవత్సరం గంగోత్రి, యమునేత్రి ధామ్ తలుపులు ఏప్రిల్ 30 నుండి తెరవబడతాయి. యాత్ర కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మార్చి 11 నుండి ప్రారంభమవుతుంది. మే 2వ తేదీ ఉదయం 7 గంటలకు కేదార్‌నాథ్ ధామ్ తలుపులు తెరుచుకుంటాయి. అదే సమయంలో బద్రీనాథ్ ధామ్ మే 4న తెరవబడుతుంది.గతేడాది 46 లక్షల మందికి పైగా చార్‌ధామ్ యాత్రకు వెళ్లారు. గత సారి ప్రయాణం ప్రారంభానికి ముందు రిజిస్ట్రేషన్‌లో సమస్య ఏర్పడింది. రిజిస్ట్రేషన్ లేకుండా వెళ్లేవారు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అందువల్ల ఈసారి 60 శాతం ఆన్‌లైన్, 40 శాతం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ జరగనుంది. ప్రయాణం ప్రారంభించడానికి 10 రోజుల ముందు ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది. మార్చి 11 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఉత్తరాఖండ్ ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లో చేసుకోవచ్చు.

# ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా తాళ్ల నవీన్ గౌడ్



**గజ్వేల్ ఫిబ్రవరి 27,(మన వార్త ప్రతినిధి జీ మురళి)** కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా తాళ్ల నవీన్ గౌడ్ నియామకం అయ్యారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జాలిగామ గ్రామానికి చెందిన తాళ్ల నవీన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేశారు. నవీన్ గౌడ్ సేవలను విస్తృతంగా వినియోగించుకునేందుకు టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు సూచనల మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తాళ్ల నవీన్ గౌడ్ నియామకం ఉత్తర్వులను జారీ చేశారు. నియామక పత్రాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి చేతిలో మీదుగా తాళ్ల నవీన్ గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, మన్నె కృపాకర్ ,గజ్వేల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సమీర్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కిషోర్ సీనియర్ నాయకులు నాయకం శ్రీనివాస్, బుచ్చిరెడ్డి యాదగిరి, రాజలింగంగౌడ్, ఆనంద్, స్వామి, శివకుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**-పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి27(మనవార్త ప్రతినిధి ):** వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి జరిగిన ఎన్నికలకు హనుమకొండ జిల్లాలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది. హనుమకొండలోని యూనివర్సిటీ లా కాలేజీ, కాకతీయ డిగ్రీ కళాశాల లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళిని గురించి పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సాగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పరిశీలించారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో 5215 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 4780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనికి సంబంధించి 91.66 ఓటింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా మెదక్, నిజామాబాద్,కరీంనగర్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి,ఎల్కతుర్తి, కమలాపూర్,వేలేరు మండలాల్లో 166ఓట్లు ఉండగా103 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ మండలాల్లో 62.05 శాతం ఓటింగ్ నమోదయింది. మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి,కమలాపూర్, వేలేరు మండలాల్లో 4585 మంది ఓటర్లు ఉండగా 1780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 38.82 ఓటింగ్ శాతం నమోదయింది.

# రెండు ఎమ్మెల్సీ స్థానాలు బీసీలకు కేటాయించాలి



**-డా. తిరుణహరి శేషు...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి27(మనవార్త ప్రతినిధి ):** ఎమ్మెల్యేల కోటాలో ఎన్నికలు జరగబోతున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసినారు. సుబేదారి లో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ ఎమ్మెల్యేల కోటాలో బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలి అలాగే సామాజిక న్యాయంలో భాగంగా ఆ రెండు ఎంఎల్ సి స్థానాలను ఎంబీసీ లకు సంచార జాతులకు కేటాయించాలని విజ్ఞప్తి చేసినారు. మంత్రిమండలి శాసనసభలో రాజ్యసభలో లోక్ సభ లో ప్రాతినిధ్యం లేని ఎంబిసి మరియు సంచార జాతులకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత చట్టసభలలో నామినేటెడ్ పదవులలో అత్యంత వెనుకబడిన వర్గాలకు సంచార జాతులకు ప్రాతినిధ్యం దక్కటం లేదు కాబట్టి ఈసారి ఎమ్మెల్సీల ఎంపికలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు దారాబోయిన సతీష్,ఎర్ర బొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ నాయకులు



**ములుగు ఫిబ్రవరి 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా ములుగు మండలం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఎమ్మెల్సీ ఓటు హక్కును గజ్వేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ఎన్ఎంఆర్ యువసేన నాయకుడు కాశబోయిన శేఖర్ ముదిరాజ్ వినియోగించుకున్నరు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. వారితో పాటు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నిమ్మకాయల గణేష్ ముదిరాజ్, కాశబోయిన స్వామి ముదిరాజ్ మరియు వంటిమామిడి గ్రామ విలేజ్ కోఆర్డినేటర్ డాకూరి అర్జున్ కుడా ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి



**-తెలంగాణ కేరళ అంతరాష్ట్ర యువజన సమ్మేళనంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి27(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ లోని హరిత హోటల్ లో భారత ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ,నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ- కేరళ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు ఒక రాష్ట్రం మరొక రాష్ట్రానికి యువతను పంపించి ఆ రాష్ట్ర భాషా,సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో భాగంగా పరస్పర సంస్కృతి సాంప్రదాయ పద్ధతులను తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. కేరళ యువత తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను, స్థానిక చారిత్రక,సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కేరళ సంస్కృతి సంప్రదాయాలను గురించి ఇక్కడ యువత తెలుసుకోవాలన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఎన్నో యువజన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఇలాంటి కార్యక్రమాలతో పాటు ఇంతకుముందు రోడ్డు భద్రత, విపత్తుల నిర్వహణ,తదితర ప్రాధాన్యత అంశాలపై యువజనుల కోసం విరివిగా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు యువత సమాజ సేవ చేసేందుకు వారిని ప్రోత్సహించేలా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువత ద్వారా సమాజానికి విస్తృతమైన సేవలు అందాలన్నారు. తాను కూడా కేరళ రాష్ట్రాన్ని పలుమార్లు సందర్శించానని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడి పట్టణ, గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకోవాలని సూచించారు. కేరళ యువత సాంప్రదాయ దుస్తులను ధరించి ఆ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా కనిపిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సుసంపన్నమైన సంస్కృతి సంప్రదాయాలను ఈ సందర్భంగా తెలుసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వచ్చిన కేరళ యువత గురువారం నుంచి ఐదు రోజుల పాటు ఫిబ్రవరి 27 నుండి మార్చి 3 వరకూ. పల్లె పట్టణ, చారిత్రక ప్రదేశాలను సందర్శించి తెలుసుకుంటారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన కేరళ యువతకు డ్రెస్, టోపీలతో కూడిన కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల గురించి నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను,జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజ్ కుమార్,ఇతర అధికారులతో పాటు నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు, కేరళకు చెందిన 27 మంది యువతి యువకులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామిని దర్శించుకున్న మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ ఫిబ్రవరి 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట చేబర్తి గ్రామాల మధ్య వెలసిన మల్లికార్జున స్వామి దేవాలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు, గురువారం అగ్ని గుండాలు, మల్లన్న స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి? మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు యాదవ సంఘం చేసిన కృషిని అభినందించారు అలాగే శివరాత్రి వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి భగవంతుని అనుగ్రహం ఉంటుందని అన్నారు, ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, నరసన్నపేట తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, నాయకులు, మధు సుధన్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు, నర్సింలు,పర్వతాలు,మల్లేశం, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యం అంక్ష రెడ్డి



**గజ్వేల్ ఫిబ్రవరి 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి అన్నారు, గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అఖండ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు అని, బిజెపి మాటలకే పరిమితమైన పార్టీ అని, బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయక పోవడం లో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదని, కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తాండ కనకయ్య గౌడ్, పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి , ర్యాకం యాదగిరి,గోవర్ధన్,తిరుపతి రెడ్డి, గుర్రాల నర్సింలు,సురేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ప్రజల చిరకాల సమస్యను తీర్చాలని వినతి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 27( మన వార్త ప్రతినిధి):** ప్రజా సమస్యలు పరిష్కారంలో బాగంగా పార్టీలకు అతీతంగా మల్కాజిగిరి ఏమ్మెల్లె ను కలసినట్లు జమ్మికుంట కాంగ్రెసు పార్టీ నాయకులు తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి వర్యులు ప్రస్తుత మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ను జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం డి సలీం పాషా లు హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి కొత్తపల్లి ప్రజల సమస్యలపై సంతకాలు చేసిన వినతిపత్రాన్ని అందజేశారు. కొత్తపల్లి గ్రామం నుండి జమ్మికుంట రైల్వే స్టేషన్ బయటకు వెళ్ళేటానికి ఫుట్ బోర్డు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. సత్వరమె సమస్యా పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నో ఏళ్లుగా జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండి కొత్తపల్లి గ్రామం,దర్మారం, రామన్న పల్లే, మరియు ఇతర గ్రామాలకు రైల్వే స్టేషన్ నుండి రైల్వే ట్రాక్ దాటి నడుచుకుంటూ వెళ్ళేవారని,కానీ ఇప్పుడు రైల్వే ట్రాక్ లైన్లు పెంచడం మరియు కొత్తపల్లి గ్రామ శివారులో గల రైల్వే ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న చిన్న చిన్న దారులను కూడా మూసి వేస్తున్నారని, రైల్వ్ గోడకు ఆనుకుని 9 ఫీట్ల డ్రైనేజీ నిర్మాణం కూడా చేస్తున్నారని, దీనితో కొత్తపల్లి మరియు ఇతర గ్రామాల నుండి నడక దారిన రైల్వే స్టేషన్ నుండి జమ్మికుంట పట్టణానికి వచ్చే విద్యార్థులు, చిరు వ్యాపారస్తులు, దినసరి కూలీలు, గుమాస్తాలు,దివ్యాంగులు,రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇటలకు వివరించారు. సుమారుగా 20 వేల జనాభా కలిగిన కొత్తపల్లి ప్రజలు ప్రతి నిత్యం అన్నీ అవసరాలకు, జీవనోపాధికి జమ్మికుంట మీదనే ఆధారపడి ఉన్నారని, రైల్వే పట్టాలు దాటడం వలన చాలా మంది రైలు ఢీకొని మరణించారు. కొంత మంది దివ్యాంగులుగా మారినారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 రోజుల క్రితం ఒక ముస్లిం అమ్మాయి రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మరణించినదని తెలిపారు. ఇది ఇలా ఉండగా ప్రతి రోజు నిత్యం ఇతర గ్రామాల ప్రజలు కొత్తపల్లి గ్రామం నుండి జమ్మికుంట రైల్వే స్టేషన్ కు వేలాది మంది రైలు మార్గం ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు వస్తుంటారు కావున ఈ సమస్య పై ఈటెల రాజేందర్ కు పూర్తిగా వివరించి ఫుట్ బోర్డు వంతెన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈటెల రాజేందర్ స్పందించి తప్పకుండా ఫుట్ బోర్డు నిర్మాణానికి కృషి చేస్తానని ప్రజల సమస్యల్ని తీర్చుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## తీగుల్ శివపార్వతి ఆలయంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



**గజ్వేల్ ఫిబ్రవరి 27,( మన వార్త ప్రతినిధి జీ మురళి )**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో పురాతన శివ పార్వతి ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, గురువారం, ఆలయంలో భక్తులు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు, రాంనగర్ కు చెందిన గంధ్ర నరేందర్, రాజేందర్ ,రాఘవేందర్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో మహా అన్న ప్రసాదం అందజేశారు, ఈ సందర్భంగా ఆలయ అయ్యవారు పుల్లూరి నాగరాజు, వినయ్ మాట్లాడుతూ, పురాతన ఆలయం శివపార్వతుల దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుంటే మహా పుణ్యం లభిస్తుందని, తీగుల్ గ్రామంలో, ప్రత్యేకమైన మూడు ఆలయాలు ఉంటాయని అందులో భాగంగా శివపార్వతుల ఆలయం ప్రత్యేకమైన గుర్తింపు పొందిందని దాదాపు 11వ శతాబ్దంలో ఈ గుడి నిర్మాణం జరిగినట్టు పురాణాల ద్వారా తెలుస్తుందని ఇక్కడ ప్రతి శివరాత్రి సందర్భంగా మూడు రోజులు అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని, శివరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఆలయ అభివృద్ధి కోసం ఆలయానికి దాతలు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బసప్ప, నిరంజన్, వికాస్, సాయి చరణ్ ,జస్వంత్, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న జుబేర్ పాషా



**గజ్వేల్ ఫిబ్రవరి 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న సిద్దిపేట జిల్లా ములుగు మండలం బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు జుబేర్ పాషా మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు, అని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు,యువత సన్మార్గంలో పయనించాలని, సరియిన వారిని ఓటు హక్కు ద్వారానే ఎన్నుకోవచ్చు అని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డోకూరి ప్రభాకర్



**ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి**

తలకొండపల్లి, ఆమనగల్ ఎస్సై లతో కలిసి అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి.మండలంలోని చెన్నారం మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గుట్ట కింది భాగంలోని మామిడి తోట సమీపంలో చుక్కాపూర్ గ్రామానికి చెందిన జక్కు శ్యామల నారాయణరెడ్డి దంపతులు మరియు వారి కుమారులు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కేంద్రాన్ని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్, ఆమనగల్ ఎస్సై వెంకటేష్ లతో కలిసి కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పోలీసు అధికారులు మాట్లాడుతూ అడవి ప్రాంతంలో ఉన్న ఈ మల్లప్ప గుట్ట దేవాలయం సన్నిధిలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని వారన్నారు.ఈ దేవాలయ సమీపంలోని గత పది సంవత్సరాలుగా అన్నదానం, సుమారు 20 సంవత్సరాలుగా తాగునీరును అందిస్తున్నారంటేభగవంతుడు వారిని ఆశీర్వదించినందుకే ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. ఈ దేవాలయ సమీపంలో కనీసం డబ్బులు పెడితే కూడా తినడానికి ఏమి దొరకదని, ఇలాంటి చోట అన్నదానం చేయడం మంచి ఆలోచనని వారన్నారు. సుమారు 5000 నుండి 8000 మందికి అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం అని కొనియాడారు.కార్యక్రమంలో జక్కు జగత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండల్రెడ్డి, తలకొండపల్లి మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ సునంద అంజయ్య గుప్తా, చుక్కాపూర్ మాజీ ఎంపీటీసీయాదయ్య,ఖానాపూర్ యాదయ్య గౌడ్, తుమ్మ నరసింహ, యాదగిరి, జనార్దన్ రెడ్డి,జగదీశ్వర్ గుప్తా, రాజలింగం,రాజేశ్వర్ రెడ్డి, కుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకుమార్, రాకేష్, శివరాజు, మరికొంతమంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**గజ్వేల్ ఫిబ్రవరి 27, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ చిక్కుడురాజు పుట్టినరోజు సందర్భంగామాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ గడిపల్లి భాస్కర్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నక్కరాములు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**గంభీరావుపేట ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సందర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 379, 380, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం 189 లను కలెక్టర్ సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు



**–పోలింగ్ కేంద్రంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్..**

**ములుగు ఫిబ్రవరి 27 మనవార్త**

వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం నిర్వహించగా ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది.ఓటు హక్కు కలిగిన ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు.జిల్లాలో మొత్తం 628 మంది ఓటర్లు ఉండగా 92.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.గురువారం ఎన్నికలు పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 9 మండల కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది.ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 09 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను పరిశీలించారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగుతున్న సరళిని కలెక్టర్ తో పాటు అదరపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ ఏజెన్సీ గ్రామాలలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. ములుగు మండలంలో 193 ఓట్ల గాను 180 మంది, వెంకటాపూర్ లో 40 మంది ఓటర్లకు గాను 35 మంది, గోవిందరావుపేట్ మండలంలో 108 ఓట్లకి గాను 102, తాడ్వాయి మండలంలో 65 ఓట్లు గాను 58 ఓట్లు పోలయ్యాయి.ఏటూరునాగారం మండలంలో 46 ఓట్ల గాను 44, కన్నాయిగూడెం మండలంలో 19 ఓట్లగాను 18,మంగపేట మండలంలో 95 ఓట్ల గాను 88, వాజేడు మండలంలో 33 ఓట్ల గాను 31 ఓట్లు, వెంకటాపురం మండలంలో 29 ఓట్ల గాను 27 ఓట్లు నమోదయ అని జిల్లా కలెక్టర్ తెలిపారు.గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

## లక్ష్మీ కళా మందిర్ సర్కిల్ లో చికెన్ మరియు గుడ్లు మేళా నిర్వహించిన అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్



**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 27 మన వార్త జిల్లా ప్రతినిధి** అంతోని అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో లక్ష్మి కళామందిర్ అంబేద్కర్ సర్కిల్ లో అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ వెంన్ కాబ్ చికెన్ ఆధ్వర్యంలో చికెన్ కోడిగుడ్లు వినియోగంపై అవగాహనతో పాటు చికెన్ మరియు ఎగ్ మేళా నిర్వహించారు. ఉడకపెట్టిన గుడ్లను చికెన్ తిను పదార్థాలను పంపిణీ చేశారు. వదంతులు నమ్మవద్దు చికెన్ గుడ్లు లో శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయని అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ వారు తెలిపారు. ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి జనరల్ సెక్రెటరీ కొండల్ . కోశాధికారి కృష్ణారెడ్డి.నరేందర్ రెడ్డి మహిపాల్ రెడ్డి . ఉపేందర్ రెడ్డి. మహేష్. మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనాదాలు కాదు అండగా మేమున్నాం



**గంభీరావుపేట ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి**

గొట్టిముక్కుల కిషన్ కుటుంబానికి ఆర్థిక చేయూత జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గోట్టి ముక్కుల కిషన్ గత నెల క్రితం అనారోగ్యం తో మరణించిగా వారి కుటుంబానికి అండగా మేమున్నాం అంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ ఆధ్వర్యంలో రూ. 25వేల నగదు, 50కిలోల బియ్యం ను ముదిరాజ్ సంఘ సభ్యులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ మాట్లాడుతూ.గత నెలలో గొట్టిముక్కుల కిషన్ అనారోగ్యంతో మరణించినందునా అతని భార్య పిల్లలు అనాధలుగా మారడంతో, విషయం తెలుసుకున్న గొడుగు శంకర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం సోషల్ మీడియాలో, వాట్సాప్ లో అనాధలుగా మారిన చిన్నారులను ఆదుకోవాలని ముదిరాజ్ కుటుంబ సభ్యులను కోరడంతో జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘ సభ్యులు స్పందించి ఎవరికి తోచిన విధంగా వారు సహాయం చేయడంతో రూ .25 వేల రూపాయలు జమ అయ్యాయని వాటితో పాటు 50 కిలోల బియ్యం ను వారి భార్య పిల్లలకు గంభీరావుపేట మండల సంఘం అధ్యక్షతన అందజేయడం జరిగిందన్నారు. అనంతరం గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాత్ర బోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే ఆనారోగ్యంతో మరణించిన కిషన్ కుటుంబానికి అండగా మేము ఉన్నాము అంటూ జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ కిషన్ కుటుంబానికి ఆర్థిక భరోసాతోపాటు ధైర్యాన్ని కల్పించినందుకు మండల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే కాకుండా ఇంకా ముందు ముందు ప్రతి ఒక్కరికి జిల్లా కమిటీ మండల కమిటీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కిషన్ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు శివంది దేవయ్య గంభీరావుపేట మండల గౌరవ అధ్యక్షులు నగారపు దేవేందర్, ఈరవేని రమేష్, ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, గంభీరావుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల నర్సయ్య, నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చీకోడు నర్సింలు, మండల కమిటీ కోశాధికారి తోక దేవదాసు, సంఘ సభ్యులు దండ వేణి లక్ష్మణ్, అరిగే రమేష్, దండవేణి నర్సింలు.

# మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు




**గంభీరావుపేట ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ ల చిత్రపటాలు తొలగించడం మనువాదమే ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా రాజీనామా చేయాలని డిమాండ్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు విప్లవ వీర కిషోరం షాహిద్ భగత్ సింగ్ ల చిత్రపటాలను తొలగించి, మోదీ మరియు ద్రౌపది ముర్ముల చిత్రపటాలను ఏర్పాటు చేసిన ఘటనపై వ్యతిరేకిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది..ప్రజాస్వామ్య ముసుగు లో పాలనగావిస్తున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం తన మనువాద భావజాలాన్ని పగడ్బందీగా అమలుపరుస్తుందని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఒకప్రకటన ద్వారా ఆవేదన వ్యక్తపరిచారు. ఢిల్లీ అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు విప్లవ వీర కిషోరం షాహిద్ భగత్ సింగ్ ల చిత్రపటాలను తొలగించి, మోదీ మరియు ద్రౌపది ముర్ముల చిత్రపటాలను ఏర్పాటు చేయడం సిగ్గుచేటని తెలియజేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ ప్రపంచ మానవాళికి అందించిన సేవలకు గుర్తింపుగా ప్రపంచ దేశాలన్నీ తమ తమ చట్టసభలలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించుకొని .ఆ మహానుభావుని ఆలోచనలతో పయనించేందుకు ప్రయత్నిస్తుంటే.దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీలో భారత రాజ్యాంగ నిర్మాత చిత్రపటాన్ని తొలగించడం హేయమైన చర్య అని.అలానే భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఉరిత్రాడును పూలమాలగా స్వీకరించి ,23 సంవత్సరాల కే తన నిండు ప్రాణాలను సైతం త్యాగం చేసిన భరతమాత ముద్దుబిడ్డడైన భగత్ సింగ్ చిత్రపటాన్ని కూడా తొలగించడం దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించాడు. ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన నాయకుల స్థానంలో ఆదాని ,అంబానీ లకు దేశాన్ని దోచిపెట్టె మీలాంటి వ్యక్తుల ఫోటోలు పెట్టడం భారత ప్రజల దౌర్భాగ్యం అని దోసల చంద్రం పేర్కొన్నాడు.

# బిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలుమానుకోవాలి



**ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి**

–కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి..

కల్వకుర్తి పట్టణంలో లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ టన్నెల్ దగ్గరికి బిఆర్ఎస్ నాయకులు రాజకీయం లబ్ది కోసం వెళ్తున్నారు, సలహాల కోసం వెళ్ళాలి అనుకుంటే మీ పార్టీలో ముఖ్య నాయకులు మాత్రమే వెళ్లి ఇవ్వొచ్చు మీ సలహాలు, హంగులు, అర్బటాలతో వెళ్లాల్సిన అవసరంఏముంది ,ఇప్పటికైనా మీరు ముందు ప్రభుత్వం పైన విమర్శలు మానుకొని సలహాసూచనలుచేయండి.ఎస్ఎల్బీసీ టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో,నిజాయితీగా ప్రయత్నిస్తోంది,ప్రాజెక్టుల నిర్మాణాల్లో, టన్నెల్ తవ్వకాల్లో ప్రమాదాలు, విపత్తులు సంభవించడం అప్పుడుఅప్పుడుఅనుకోకుండా జరుగుతూనే ఉంటవి,ఈ ఘటనను ఆసరాగా చేసుకొని బీఆర్ఎస్నేతలుదిగజారుడురాజకీయాలుచేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు రాలేదు అని కేటీర్ విమర్శించడం విడ్డురంగా ఉంది,ప్రభుత్వ మంత్రులు 24 గంటలు అక్కడే ఉండి నిరంతరంపర్యవేక్షిస్తున్నారు,సీఎం రావడం వల్ల సహాయక చర్యలకుఆటంకంఏర్పడుతుంది అని ఉద్దేశంతో రావడం లేదు, ముఖ్యమంత్రి ఈ సంఘటన పైన ఎప్పటికి అప్పుడు సమాచారం తెలుసుకుంటూనే ఉన్నాడు.టన్నెల్ వద్ద గత నాలుగు రోజులుగా పది ఏజెన్సీలు పనిచేస్తున్నాయి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, జియోలాజిక్ సర్వే ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆర్మీ, నేవీ మార్కోస్ కమాండోస్, ర్యాట్ హోల్ మైనర్స్, నేషనల్ హైవే డిజాస్టర్ కార్పొరేషన్, హైడ్రా, ఇతర ప్రైవేటు కంపెనీలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి.కాళేశ్వరం టన్నెల్లో ఏడుగురు చనిపోయినప్పుడు, కరోనా సమయంలో శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్కేంద్రంలో తొమ్మిది మంది చనిపోయినప్పుడు మేము బీఆర్ఎస్ తరహాలో దిగజారుడు రాజకీయాలు చేయలేదు,కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాకమూడేళ్లలోకూలిపోవడంతోనే మేము విమర్శలు చేశాము.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి టౌన్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, గణేష్ యాదవ్, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం



**గంభీరావుపేట ఫిబ్రవరి 27 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలంలో గురువారం జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా 1226 పట్టభద్రులకు కాను 854 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాను మండల వ్యాప్తంగా 66 మంది ఉపాధ్యాయులకు గాను 65 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల స్థాయిలో పట్టభద్రుల పోలింగ్ 70 శాతం జరిగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఒకరు మినహా పూర్తిస్థాయి లో ఉపాధ్యాయులు ఓటింగ్ లో పాల్గొన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి రెండు నిమిషాలు ఆలస్యంగా రావడంతో వారు ఓటు హక్కు వినియోగించకుండానే వెనుతిరిగి వెళ్లారు. పోలింగ్ పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# కెసిఆర్ కు ఆహ్వాన పత్రిక అందజేత



**గజ్వేల్ ఫిబ్రవరి 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ లోని పురాతన దేవాలయం శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల ఆహ్వాన పత్రిక గురువారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి అందజేసిన అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, శ్రీ ఉమామహేశ్వర దేవాలయం చైర్మన్ బల్లి శ్రీనివాస్, ఈ సందర్భంగా బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ మమ్మల్ని ఆప్యాయంగా పలకరించారని, శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని శుక్రవారం నిర్వహించే ఉమామహేశ్వర కళ్యాణం లో పాల్గొనవలసిందిగా కెసిఆర్ కు తెలియజేయడం జరిగిందని అన్నారు, బిఆర్ఎస్ నాయకులు రాజారావు, ఉన్నారు.

# ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు..



**జమ్మికుంట: ఫిబ్రవరి 27( మన వార్త ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.8 గంటలకు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు చేస్తుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఆయా అభ్యర్థుల శిబిరాలను ఏర్పాటు చేశారు.జమ్మికుంట మండల, పట్టణ పరిధిలోని పట్టభద్రులు,టీచర్లు ఓటుహక్కు వినియోగించుకోవడానికి జమ్మికుంట లోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.పోలింగ్ సరళిని ఏసిపి శ్రీనివాస్ జీ పరిశీలించారు.జమ్మికుంట మండల ,పట్టణానికి చెందిన 3177 పట్టభద్రులు ఓట్లకు గాను 1068 ఓట్లు,206 టీచర్ల ఓట్లకు గాను 179 ఓట్లు పొలైనట్లు అధికారి తెలిపారు.మధ్యాహ్నం వరకు మందగొండిగా కొనసాగిన పోలింగ్ సరళి మధ్యాన్నం తరువాత క్రమంగా పెరుగుతూ ఎన్నికల ఓటింగ్ సమయం ముగిసే సమయానికి ఓటర్లు భారీగా చేరుకున్నారు.పోలింగ్ కేంద్రంలో మూడు బూత్లు మాత్రమే ఏర్పాటు చేయడంతో పట్టభద్రులు బారులు తీరారు. గంటల కొద్దీ వేచివున్నారు. చంటి పిల్లల తల్లులు కూడా ఇబ్బందులు పడ్డారు.కొందరు పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుదిరి వెళ్ళిపోయారు.సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరిగింది.ఫలితాలు మార్చి 02 న తెలనున్నాయి.

# సింగరేణి కార్మికుడు ప్రజాకవి జయరాజు పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 27( మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం హైదరాబాదులోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి కార్మికుడు, ప్రజా కవి జయరాజు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ కార్యక్రమంలో వారితో పాటు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, న్యాయవాది ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# శివనామ స్మరణతో మారుమ్రోగిన శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవాలయం



**ఇల్లందకుంట: ఫిబ్రవరి 27( మన వార్త ప్రతినిధి):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలోని గల శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివ పార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు అందజేశారు.ఆలయఅర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు.దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,రాబోయే రోజుల్లో ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్,డైరెక్టర్లు,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలవేళ పోలీసుల అత్యుత్సాహం...




**–నైరాశ్యానికి లోనైనా జర్నలిస్టులు ,పట్టభద్రుల ఓటర్లు...**

**జమ్మికుంట: ఫిబ్రవరి27( మన వార్త ప్రతినిధి)**

కంచె చేను మేసిన చందంగా తయారైంది జమ్మికుంట పోలీసుల వ్యవహార శైలి.శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన పోలీస్ వ్యవస్థ తమ విధులను మరిచారో ఏమో కానీ ఓటర్లకు సర్ది చెప్పేది పోయి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ప్రముఖ పత్రికల జర్నలిస్టు ఓటర్ల పై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఓపిక ఉంటే ఓటు వేయండి లేకపోతే నిష్క్రమించండి అంటూస్థానిక రూరల్ సీఐ కిషోర్ దురుసుగా మాట్లాడడంతో ప్రముఖ పత్రికలకు చెందిన పలువురు జర్నలిస్టులు నిచ్చష్టులై చూడడం విస్మయానికి గురిచేసింది .ఉదయం నుండి మందకోడిగా సాగిన ఎన్నికల ప్రక్రియ మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఒక్కసారిగా పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవడానికిరావడంతో జమ్మికుంట డిగ్రీ కళాశాల లో క్యూ లైన్ లో సుమారు నాలుగు గంటల పాటు నిరీక్షించడం జరిగింది .ఓటు హక్కు వినియోగించుకోవడానికి మహిళా ఓటర్లు తమ చంటి పిల్లలను ఎత్తుకొని ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూ లైన్ లో నాలుగు గంటల పాటు నిలబడడంతో పిల్లల రోదనలు మిన్నంటాయి .ప్రముఖ పత్రికకు చెందిన ఒక జర్నలిస్టును స్థానిక రూరల్ సీఐ వెనుకకు జరుగుమంటూ తొసి వేసే క్రమంలోవెనుకనున్న వారిని జరిపితే మేము కూడా కాస్త జరుగుతామని బదులివ్వగా ఓపిక ఉంటే ఓటు వేయండి లేకపోతే బయటికి వెళ్ళండి అంటూ స్థానిక రూరల్ సీఐ దురుసుగా ప్రవర్తించడంపై జర్నలిస్టులు మనస్థాపానికి గురయ్యారు .ఒకే ఒక బూతులొ మహిళ ,పురుష పట్టభద్రులకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉండడంతో తీవ్ర జాప్యం జరిగింది ఎందుకు ఇలా జరుగుతుందని ,నాలుగు గంటల సమయం సమీపిస్తున్న పోలింగ్ బూత్ ముందు దారులు తీరి ఓటర్లు క్యూ లైన్ లో ఉన్న కూడా పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించడంతో మీకేమైనా తలతిక్క ఉందా ,తలకాయ పనిచేస్తుందా అంటూ సీనియర్ జర్నలిస్టులు అని కూడా చూడకుండా ప్రవర్తించడంపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .సమయం గడుస్తున్నా కొద్దీ ఓటర్ల క్యూలై పెరుగుతుంటే స్థానిక తహసిల్దార్ రమేష్ బాబు ,స్థానిక సీఐ వరంగల్ టి రవి ఓటర్లకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తుంటే స్థానిక రూరల్ సిఐ మాత్రం తనకు సంబంధం లేని విషయంలో తల దూర్చిఓటర్ల పై జూలు చూపించడం పోలీసుల అత్యుత్సాహానికి నిదర్శనం .ఉన్నతాధికారులు స్పందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం సన్నగిల్లకుండా చూడాల్సిన చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు జర్నలిస్టులు ,పట్టభద్రుల ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి నాయకులతో వాగ్వాదం.జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం సమీపంలో పోలీసులకు, బిజెపి నాయకులకు మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది. పోలింగ్ చీటీలు మీరు ఎట్లా పంచుతున్నారని, ఇక్కడ ఉండవద్దని బిజెపి నాయకులకు రూరల్ సీఐ కిషోర్ తెలిపారు. బిజెపి నాయకులు మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యాం ,ఆకుల రాజేందర్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ ,కొలకాని రాజు ఎలక్షన్ నిబంధన ప్రకారము దూరంగానే ఉన్నామని ఓటర్లకు సాయం చేస్తున్నామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఉండవద్దని రూరల్ సీఐ అనడంతో కొంతసేపు వాగ్వాదము జరిగింది.చివరకు రూరల్ సీఐ ,పట్టణ సిఐ వర గంటి రవి లు, వారికి సర్ది చెప్పి అక్కడి నుండి పంపించేశారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, ములుగు పోలీసుల దాడి



**ములుగు ఫిబ్రవరి 27, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని తునికి బొల్లారం గ్రామంలో వెంకన్నగారి ఏకంబార్ రెడ్డి ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై గురువారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, ములుగు పోలీసులు వెళ్లి రైడ్ చేసి 05 వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 25,880/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు ములుగు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు తెతెలియపరుస్తూ వెంకన్న ఏకంబార్ రెడ్డి, నివాసం తునికి బొల్లారం ,వెంకన్న పరుశురాంరెడ్డి, వివాసం తునికి బొల్లారం గౌలికరి జ్ఞానేశ్వర్, నివాసం తిమ్మాపూర్ ,నీల నర్సింలు, నివాసం తునికి బొల్లారం గాది వెనుక నారాయణ, నివాసం తిమ్మాపూర్.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, ములుగు పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## పంతాటి రవీందర్ తిరుమల దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శివాలయంలో అన్నదానం



**జమ్మికుంట,ఫిబ్రవరి 27(మనవార్త )**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ పంతాటి రవీందర్ తిరుమల దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా పట్టణంలోని శివాలయంలో నిరుపేదలకు అన్నదానం, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అన్నపూర్ణ సేవా సమితి వారు దంపతులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అంశాన్ని సురేష్,పాకాల రవీందర్ రెడ్డి, అయితే రమేష్,మురళి శ్రీనివాస్, పంతాటి అరవింద్, తిరుపతి ఏ బి సి రమేష్, ఎండి కాజా ఖాన్,సతీష్,నీల నాగరాజు, కుటుంబ సభ్యులతో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఘనంగా నీల వైష్ణవి జన్మదిన వేడుకలు...



**-బొమ్మల గుడి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం...**

**జమ్మికుంట,ఫిబ్రవరి 27(మనవార్త )**

కరీంనగర్ జిల్లా వీణవంక గ్రామానికి చెందిన నీల నాగరాజు - శ్రీలత ల పుత్రిక నీల వైష్ణవి 9వ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి దేవాలయంలో సుమారు 200 మందికి అన్నదానం, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో అర్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైష్ణవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అన్నపూర్ణ సేవా సమితి వారు చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నీల నాగరాజు - శ్రీలత దంపతులకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేకంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు కుటుంబ సభ్యులతో పాటు పలువురు పాత్రికేయులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 'సికందర్' టీజర్ విడుదల

# యాక్షన్‌తో పిచ్చెక్కించిన సల్మాన్




సికందర్ ఒక యాక్షన్ చిత్రం.. ఇందులో సల్మాన్ తో పాటు కాజల్ అగర్వాల్ , రష్మిక మందన్న , సత్యరాజ్, శర్మన్ జోషి, ప్రతీక్ బబ్బర్ కూడా నటించారు. సల్మాన్ ఖాన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'సికందర్' టీజర్ విడుదలైంది.ఈ చిత్రానికి ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ద్వారా వీరిద్దరూ మొదటిసారి కలిసి పనిచేస్తున్నారు. టీజర్ చాలా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కామెంట్ చేస్తున్నారు. సల్మాన్ యాక్షన్ తో అద్దరగొట్టేశాడు. టీజర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది. ఒక గంటలోనే దాదాపు 8లక్షలకు పైగా వీక్షణలు వచ్చాయి. కాగా.. ఈ టీజర్ హిందీలో విడుదలైంది.ఈ టీజర్ సల్మాన్ డైలాగ్ తో మొదలవుతుంది. "అమ్మమ్మ అతనికి సికందర్ అని పేరు పెట్టింది. తాత అతనికి సంజయ్ అని పేరు పెట్టాడు. కానీ.. జనాలు అతనికి రాజా సాహెబ్ అని పేరు పెట్టారు." అనే డైలాగ్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. టీజర్ మొత్తం యాక్షన్, ఫైట్స్ ఉండగా.. రష్మికతో సల్మాన్ రొమాంటిక్ కెమిస్ట్రీ కూడా కనిపించింది. ఇప్పటికే ఈ సినిమా కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ టీజర్ చూసిన తర్వాత ప్రేక్షకులు మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. కాగా.. ఈ చిత్రం 28 మార్చి 2025న విడుదల అవుతుంది.

## బిజెపికి చిత్తశుద్ధి ఉంటే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి మాదిగలకి ఇవ్వాలి మాదిగ హక్కుల దండోరా



ఏ ఎస్ ఎన్ 24 టీవీ నాగార్జునసాగర్, నల్లగొండ జిల్లాబీ రిపోర్టర్ దొడ్డే రాజేంద్రప్రసాద్:గురువారం నాడు నాగార్జునసాగర్, హరిత విజయ విహార్ హోటల్లో నిర్వహించిన దండోరా రాష్ట్ర మహాసభలలో భాగంగా మాదిగ హక్కుల దండోరా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరుల చిత్రపటానికి నివాళులర్పించి,మౌనం పాటించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దళితుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది. బిజేపి కి చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో పెట్టి చట్టం చేసేది కానీ అలా చేయలేదు . మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో దళితుల ఎన్నో ఏళ్ల సమస్యను మేము తీర్చమని గొప్పలు చెప్పుకుంటున్నారు .కానీ నిజంగా మాదిగలపై బిజెపికి ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవి మాదిగలకు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం మాదిగలకు దక్కల్సిన రిజర్వేషన్ దక్కలేదని కాబట్టి చట్టం చేసే లోపు దీన్ని సవరించి మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరుల యొక్క కుటుంబాలకు హైదరాబాదులో 250 గజాల భూమిని కేటాయించాలని అమరవీరుల స్మారక భవనాన్ని హైదరాబాద్ నగరంలో నిర్మించాలని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సమర్థవంతంగా అమలు చేసి ఆ చట్టం ద్వారా అధిక శాతం జనాభా కలిగిన మాదిగలకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరారుసొంత స్థలంలో ఇల్లు కట్టుకునే దళితులకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలి అని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రత్యేకంగా గతంలో మాదిగల కేటాయించిన లిడ్ క్యాప్ భూములపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసి ఆ భూములలో ఉత్పత్తుల తయారీ కేంద్రాలలో మాదిగలకు ఏకస్వామ్యం కల్పించాలి. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్డ్ భూములు కి శాశ్వత పట్టాలను మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శ్యామ్ మాదిగ ,రాష్ట్ర అధికార ప్రతినిధి సగ్గి ప్రకాష్ మాదిగ, మాదిగ స్టూడెంట్ యూనియన్ కోఆర్డినేటర్ బొర్ర శాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల కుమారస్వామి , హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన హాలీం దుకాణాన్ని ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 27 (మన వార్త ప్రతినిధి)**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ హైటెక్స్ కామన్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన హాలీమిస్త్ హాలీం దుకాణాన్ని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా హాలీమిస్త్ హాలీం దుకాణం యాజమాన్యం మొహ్మద్ మొయినుద్దీన్ శుభాభినందనలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ సీనియర్ నాయకులు ఇమామ్, సతీష్, బాబా, శేఖర్, అమీనుద్దీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు ఆఫ్ఘనిస్తాన్ విజయాలపై సచిన్ కామెంట్స్




ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ లో పసికూన అనే ట్యాగ్ నుంచి బయటకు వచ్చింది. గత కొంతకాలంగా ఐసీసీ టోర్నీల్లో ఆ జట్టు సాధిస్తున్న విజయాల్లే ఇందుకు నిదర్శనం.భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్ లో దాదాపుగా సెమీస్ కు చేరినంత పని చేసింది. పాకిస్థాన్, ఇంగ్లాండ్, శ్రీలంక జట్లను ఆడిస్తూ సెమీస్ రేస్ ను ఆసక్తికరంగా మార్చింది. 2024 లో జరిగిన టీ20 వరల్డ్ కప్ లో అంచానాలు లేకుండా బరిలోకి దిగిన ఆ జట్టు.. సెమీస్ కు వెళ్లి సంచలనం సృష్టించింది. లీగ్ దశలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి అగ్ర శ్రేణి జట్లను ఓడించి వరల్డ్ కప్ చరిత్రలో తొలిసారి సెమీ ఫైనల్ కు చేరుకుంది.ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఇంగ్లాండ్ పై గెలిచి తమ దేశ క్రికెట్ చరిత్రలో మరో గొప్ప విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. అద్భుత ఆటతో బలమైన ఇంగ్లండ్‌కు షాకిచ్చి ఔరా అనిపించింది. మెగా టోర్నీలో ఇంగ్లిష్ టీమ్‌ను సెమీస్‌కు ముందే ఇంటిదారి పట్టించింది. బుధవారం (ఫిబ్రవరి 28) జరిగిన గ్రూప్-బి మ్యాచ్‌లో అఫ్గాన్ 8 రన్స్ తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. ఈ విజయంతో ఆఫ్ఘనిస్తాన్ సెమీస్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. మరోవైపు ఇంగ్లాండ్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ విజయాన్ని క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ప్రశంసించాడు. ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టును ప్రత్యేకంగా అభినందించారు.అంతర్జాతీయ క్రికెట్‌లో ఆఫ్ఘనిస్తాన్ నిలకడగా రాణిస్తుంది. వారు రోజు రోజు సాధిస్తున్న పురోగతి స్ఫూర్తిదాయకంగా ఉంది. ఆఫ్ఘనిస్తాన్ సాధిస్తున్న విజయాలను అలవాటుగా మార్చుకున్నారు. ఇకపై వారి విజయాలు సంచలనాలు అనడానికి లేదు".అని టెండూల్కర్ తన ఎక్స్ లో రాసుకొచ్చారు. జద్రాన్ అద్భుతమైన సెంచరీ.. ఓమర్జాయ్ అద్భుతమైన ఐదు వికెట్లు తీసి ఆఫ్ఘనిస్తాన్‌కు మరో చిరస్మరణీయ విజయాన్ని అందించారు".అని చెప్పారు.ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ (146 బాల్స్‌లో 12 ఫోర్లు, 6 సిక్సర్లతో 177) రికార్డు సెంచరీకి తోడు అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (41బీ 5/ 58) ఆల్‌రౌండ్ షోతో విజృంభించడంతో బుధవారం జరిగిన గ్రూప్-బి మ్యాచ్‌లో అఫ్గాన్ 8 రన్స్ తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. తొలుత అఫ్గానిస్తాన్ 50 ఓవర్లలో 325/7 స్కోరు చేసింది. ఛేజింగ్‌లో జో రూట్ (111 బాల్స్‌లో 11 ఫోర్లు, 1 సిక్స్‌తో 120) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 317 రన్స్‌కు ఆలౌటైంది.